అథ్లెటిక్స్ పోటీల్లో విజయ పతాకం ఎగురవేయాలి

మాట్లాడుతున జీఎం దుర్గం రాంచందర్

మణుగూరు టౌన్, ఫిబ్రవరి 19: కోలిండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సింగరేణి విజయ పతాకం ఎగురవేయాలని ఏరియా జీఎం దుర్గం రాంచందర్ అన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో ఈ నెల 22, 23 తేదీల్లో జరిగే కోలిండియా టోర్నమెంట్‌కి సెలెక్ట్ అయిన సింగరేణి ఉద్యోగ క్రీడాకారులకు ఈ నెల 10 నుంచి 19వరకు కోచింగ్ క్యాంపు నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 22, 23 తేదీల్లో సింగరేణి సత్తా చాటాలని అన్నారు. ఎస్.రమేష్, అవినాష్, పుల్లయ్య, కృష్ణం రాజు, జాన్ వెస్లీ, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గుంటక ప్రవీణ్‌కు పితృవియోగం

నివాళి అర్పిస్తున్న నాయకులు

మణుగూరు టౌన్, ఫిబ్రవరి 19: మణుగూరు మండలం ముత్యాలమ్మ నగర్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ గుంటక ప్రవీణ్ తండ్రి నాగరాజు (47) అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఫోన్‌లో పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకులు కుర్రి నరసింహారావు, నాగరాజు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి వెంట జావీద్ పాషా, మేకల రవి, గుర్రం సృజన్, నరసన్న, గుంటక ఏశావు, చెట్టి ప్రసాద్ పాల్గొన్నారు.

పట్వారిగూడెంలో కాంప్లెక్స్ స్థాయి బాలమేళా

ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

దమ్మపేట, ఫిబ్రవరి 19: మండల పరిధిలోని పట్వారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ స్థాయి బాలమేళా కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ బాలమేళాలో మూడు, నాలుగు, ఐదు తరగతుల విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం, గణితం అంశాల్లో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను ఎంఈవో, కాంప్లెక్స్ హెచ్ఎం కీసరి లక్ష్మి రాతపూర్వకంగా పరిశీలించారు. బహుమతి పొందిన పాఠశాల ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు.

అశ్వాపురం, ఫిబ్రవరి 19: మిట్టగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం బాలమేళా 2025 కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి మిట్టగూడెం జిల్లా పరిషత్ కాంప్లెక్స్ హెచ్ఎం వీరస్వామి అధ్యక్షతన నిర్వహించిన బాలల సదస్సులో కాంప్లెక్స్ స్థాయిలో 15 పాఠశాలల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. డీఈవో వెంకటేశ్వరచారి నమూనాలను పరిశీలించి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిట్టగూడెం కాంప్లెక్స్ స్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎంపికైన జగ్గారం మండల పరిషత్ పాఠశాల హెచ్ఎం, సిబ్బంది, విద్యార్థులను ఆయన అభినందించారు. సబ్జెక్టుల వారీగా ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

కరకగూడెం, ఫిబ్రవరి 19: విద్యార్థుల సామర్థ్యాలను బయటకు తీసేందుకు బాలమేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంఈవో మంజూల అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో బాల మేళా కార్యకమాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల నైపుణ్యానికి, ఉపాధ్యాయుల పనితీరుకు ఆయా పాఠశాలలకు గ్రేడ్లను ఇస్తూ ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.

సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

అవగాహన ర్యాలీలో పోలీసులు, విద్యార్థులు

మణుగూరు టౌన్, ఫిబ్రవరి 19: మణుగూరులోని జడ్పీహెచ్ఎస్ రామానుజవరం పాఠశాలలో మణుగూరు పోలీసులు సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల కట్టడిపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సై రంజిత్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల మత్తులో పడి యువత భవిష్యత్‌ను బలి చేసుకుంటున్నారని, దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత యువత, విద్యార్థులదేనని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం యశోద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిత

కలెక్టర్ జితేశ్ వి పాటిల్

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

కొత్తగూడెం గణేష్ టెంపుల్, ఫిబ్రవరి 19: విద్యతోనే ఉజ్వల భవిత సాధ్యమవుతుందని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. లక్ష్మీదేవి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. ''కృషి, పట్టుదల, క్రమశిక్షణతో చదవాలి. పదవ తరగతిలో చక్కటి మార్కులు సాధించాలి. భవిష్యత్ లక్ష్యాన్ని ఎంచుకుని, దానిని చేరుకునే దిశగా ముందుకు సాగాలి. మీ తల్లిదండ్రుల ఆకాంక్షను నెరవేర్చాలి'' అని, ఉద్బోధించారు. పాఠశాలలో సైన్స్ ల్యాబ్, రెండు బిల్డింగుల మధ్య రేకుల షెడ్డు నిర్మించాలని కలెక్టర్‌ను పాఠశాల సిబ్బంది, విద్యార్థులు కోరారు. వీటికి కలెక్టర్ స్పందిస్తూ, ఈ రెండింటి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని ఎంఈవోను ఆదేశించారు. హెచ్ఎం కొండలరావు, ఎంపీడీవో చలపతి, పంచాయతీ సెక్రటరీ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ఆశలు వమ్ము చేయవద్దు : పీవో

విద్యార్థులతో భోజనం చేస్తున్న పీవో రాహుల్

అశ్వారావుపేట టౌన్, ఫిబ్రవరి 19: తల్లిదండ్రుల ఆశలు వమ్ము చేయకుండా చదువుకోవాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. అశ్వారావుపేట లోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఆయన బుధవారం సందర్శించారు. విద్యార్థులకు అమలు చేస్తున్న మెనూ నాణ్యతను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పదో తరగతే ఉన్నత స్థాయికి పునాది అని పీవో అన్నారు. తల్లిదండ్రులు ఆరుగాలం కష్టం చేసి చదివిస్తున్నారన్న విషయాన్ని గ్రహించాలని సూచించారు. ఉపాధ్యాయులంతా సెలవులు పెట్టకుండా విధులు నిర్వహించాని, భవనాలకు అవసరమైన మరమ్మతులు చేయించాలని గిరిజన సంక్షేమ శాఖ ఏఈ ప్రసాద్‌ను ఆదేశించారు.

టీఆర్‌వీకేఎస్ వినతి

వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పాల్వంచ, ఫిబ్రవరి 19: కేటీపీఎస్, బీటీపీఎస్, వైటీపీఎస్ ఎంప్లాయీస్ సొసైటీ పాలకవర్గాన్ని కేటీపీఎస్-ఏ కాలనీలోని సొసైటీ కార్యాలయంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం (టీఆర్‌వీకేఎస్) నాయకులు కలిశారు. సొసైటీకి వచ్చిన లాభాన్ని సభ్యులకు బ్యాంకు ద్వారా నగదు రూపంలో చెల్లించాలని, లోన్‌ను రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు పెంచేందుకు గతంలో తీసుకున్ను నిర్ణయాన్ని అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. దంచెనాల రాంబాబు, ముత్యాల రాంబాబు, ధర్మపురి నాగేశ్వరరావు, ఎండీ అమీన్, నారందాసు వెంకటేశ్వర్లు, రషీదాబా, అచ్చ కోటిలింగం పాల్గొన్నారు.

తునికాకు ప్రూనింగ్ పనులు చేపట్టాలి

అశ్వారావుపేట, ఫిబ్రవరి 19: ఏజెన్సీలో ఆదివాసీలకు ఉపాధి కల్పించే తునికాకు సేకరణ ప్రూనింగ్ పనులను తక్షణమే చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బుడితి చిరంజీవి నాయుడు అటవీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. స్థానిక కార్యాలయంలో బుధవారం ఆయన రేంజర్ మురళికి తునికాకు సేకరణపై వినతిపత్రం అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

దమ్మపేట, ఫిబ్రవరి 19: రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొనగా ముగ్గురికి తీవ్ర గాయాలైన ఘటన మండల పరిధిలోని గండుగులపల్లి వద్ద బుధవారం రాత్రి చోటు చేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని జగ్గారం గ్రామానికి చెందిన మడివి నాగేంద్రబాబు, లక్ష్మణ్ ద్విచక్రవాహనంపై పట్వారిగూడెం నుంచి సత్తుపల్లి వైపు వెళుతుండగా గండుగులపల్లి సమీపంలోకి రాగానే ఎమ్మెల్యే ఇంటి సమీపంలో సత్తుపల్లి నుంచి పట్వారిగూడెం వైపు వెళుతున్న పాకలగూడెం గ్రామానికి చెందిన కేతిపల్లి జానకీరామ్ బైక్‌పై వస్తూ ఎదురుగా ఢీకొట్టాడు. ఈ ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను 108 వాహనంలో సత్తుపల్లి ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తాగునీరు, కరెంటు సమస్య లేకుండా చూడాలి

మాట్లాడుతున్న ఎంపీడీవో ధన్‌సింగ్

ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 19: వేసవి సమీపిస్తున్న దృష్ట్యా ప్రజలకు తాగునీరు, కరెంటు సమస్యలు లేకుండా చూసుకోవాలని ఎంపీడీవో ధన్ సింగ్, తహసీల్దార్ రవికుమార్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏఈ ఎమ్‌బి, ఏఈ ఎన్‌పీడీసీఎల్, ఏవో, ఏపీయం, ఏపీవో, ఏఈ, పీఆర్ ఏఈలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎండాకాలంలో తాగునీటికి, విద్యుత్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సమావేశంలో ఆయా విభాగాల శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేత్రదానం

భద్రాచలం, ఫిబ్రవరి 19: భద్రాచలం పట్టణంలోని సీతారాంనగర్ కాలనీకి చెందిన మోర్తాల కళావతి(55) బుధవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందింది. కుటుంబసభ్యులు కళావతి నేత్రాలను దానం చేస్తున్నామని డాక్టర్ అగర్వాల్ ఐ బ్యాంకుకు సమాచారం ఇవ్వడంతో ఐబ్యాంకు నిర్వాహకులు కళావతి నేత్రాలను సేకరించారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఉంచిన ట్రాక్టర్లు

టేకులపల్లి, ఫిబ్రవరి19: మండలంలోని బొమ్మనపల్లి మొర్రేడు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను టేకులపల్లి పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై పోగుల సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మొర్రేడువాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున ట్రాక్టర్‌ను బోడు రోడ్డు సెంటర్‌లో పట్టుకొని బానోత్ శంకర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పినపాక, ఫిబ్రవరి 19: గోదావరి నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను జానంపేట గ్రామంలో బుధవారం ఈ బయ్యారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. జానంపేట సమీపంలోని గోదావరి నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశామని తెలిపారు.

ఆరు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

మణుగూరు టౌన్, ఫిబ్రవరి 19: మణుగూరు మండలం రామానుజవరం పంచాయతీలో అక్రమంగా ఇసుక తోలకాలు జరుగుతున్నాయన్న విశ్వసనీయ సమాచారం మేరకు మణుగూరు పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఆరు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని మణుగూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, ఫిబ్రవరి 19: భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో సీతారాముల నిత్యకల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నిత్యకల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

ఏజెన్సీలో రోటరీ సేవలు అభినందనీయం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

భద్రాచలం, ఫిబ్రవరి 19: భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో రోటరీక్లబ్ సేవలు ప్రశంసనీయమని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం జూబ్లిహిల్స్ రోటరీక్లబ్ హైదరాబాద్ సౌజన్యంతో పట్టణంలో 30 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భద్రాచలం, బూర్గంపహాడ్ పరిసర ప్రాంతాల్లో ఆర్వో ప్లాంట్లను నిర్మించడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు రోటరీక్లబ్ నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. బూసిరెడ్డి శంకర్‌రెడ్డి, కేఎంఎల్.రమేష్, రాఘవయ్య, ధనకొండ ప్రసన్న, రత్నం రమాకాంత్, భీమవరపు వెంకటరెడ్డి, బొమ్మతుల రాజీవ్, అరికెల తిరుపతిరావు, రామకృష్ణ, సంపత్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

అవార్డులు అందుకుంటున్న విద్యార్థులు

అశ్వాపురం, ఫిబ్రవరి 19: శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో జనవరి 5న ఖమ్మంలో నిర్వహించిన ఒలింపియాడ్ 2024-25 టాలెంట్ టెస్ట్ నిర్వహించిన విషయం తెలిసిందే. రవీంద్ర పబ్లిక్ స్కూల్‌లో 6వ తరగతి చదువుతున్న టి.సిరిచందన స్టేట్ 5వ ర్యాంక్, ఐదో తరగతి చదువుతున్న ఎం.గౌతమ్ రెండవ ర్యాంకు, మూడవ ర్యాంకును మూడవ తరగతి చదువుతున్న ఎస్.మోక్షిత్ సాధించారని రవీంద్ర పబ్లిక్ స్కూల్ హెచ్ఎం దొడ్డా రమేష్ తెలిపారు. వరంగల్‌లో కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన ర్యాంకుల ప్రధానోత్సవ సభలో కాతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రతాపరెడ్డి, సీబీఐ ఏసీపీ పింగిలి ప్రశాంత్‌రెడ్డి చేతుల మీదుగా బుధవారం మెమోంటోలు, సర్టిఫికెట్లు అందుకున్నట్లు తెలిపారు.

రామాలయ మాజీ ప్రధాన అర్చకులు మృతి

జగన్నాథాచార్యులు (ఫైల్)

భద్రాచలం, ఫిబ్రవరి 19: భద్రాచలం సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన ప్రధాన అర్చకులు పొడిచేటి జగన్నాథాచార్యులు ఈ నెల 13న ఖమ్మంలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. సుమారు నాలుగు దశాబ్దాల పాటు రామాలయంలో వివిధ హోదాల్లో అర్చక బాధ్యతలు నిర్వహించిన జగన్నాథాచార్యులు పలు శ్రీరామనవములు, వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో పాల్గొన్నారు. అలాగే శ్రీరామ మహాసామ్రాజ్య పట్టాభిషేకం, స్వామివారి స్వర్ణభద్రకవచ అలంకరణలో పాల్గొనడం విశేషం. కాగా ఈ నెల 13న జగన్నాథాచార్యులు మృతిచెందగా ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి రావడంపై భద్రాద్రిలో జోరుగా చర్చ సాగుతోంది. రామాలయంతో పాటు భద్రాచలంలో ఎంతో పేరున్న వ్యక్తి మృతి చెందితే ఈ విషయాన్ని గోప్యంగా ఉంచారో అర్థం కావడం లేదని రామ భక్తులు ప్రశ్నిస్తున్నారు.

మండల స్థాయి అధికారులతో టెలీ కాన్ఫరెన్స్

టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న తహసీల్దార్

దుమ్ముగూడెం, ఫిబ్రవరి 19: మండల స్థాయి అధికారులతో కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించినట్లు తహసీల్దార్ మామిడి అశోక్‌కుమార్ తెలిపారు. వేసవి సమీపిస్తున్న దృష్ట్యా గ్రామాల్లో ప్రజలకు మంచినీటి ఎద్దడి లేకుండా తాగునీటి సరఫరా జరిగేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిపారు. టెలీ కాన్ఫరెన్స్‌లో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

I, MOHAMMED NOORUNNISA (OLD NAME) CHANGED MY NAME AS NOORUNNISA (NEW NAME) W/O. MOHAMMED WALIUDDIN FAROOQUI R/O. H.NO. 20-5-113/1, CONTRACTORS COLONY, PALWANCHA - 507115, BHADRADRI KOTHAGUDEM DIST,TG . KMM

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

చిన్నారులకు వ్యాక్సిన్

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 19: మండల పరిధిలోని కావడిగుండ్ల సబ్ సెంటర్ పరిధిలోని కన్నాయిగూడెం, కంట్లం, గోపన్నగూడెం, కన్నాయిగూడెం, గోగులపుడి, కొత్త కన్నాయిగూడెం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు, గర్భణులకు వ్యాక్సిన్ వేశారు. అనంతరం ఆశ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గుమ్మడవల్లి పీహెచ్‌సీ వైద్యులు రాందాస్ నాయక్, హెల్త్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు, ఏఎన్ఎం రాధాబాయి, ఆశ కార్యర్తలు, గర్భిణులు, చిన్నారులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

అందరికీ వైద్య పరీక్షలు

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 19 (నమస్తే తెలంగాణ): చాప కింద నీరులా వ్యాపిస్తున్న మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ వంటి అసంక్రమిత వ్యాధులను సమర్థవంతంగా కట్టడి చేసేందుకు వైద్యారోగ్య శాఖ ప్రత్యేక కార్యక్రమం చేపట్టిందని ఆ శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మధువరన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్సీడీ ప్రోగ్రాంలో భాగంగా జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో మార్చి 31 వరకు 40 రోజులపాటు ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి, 30 సంవత్సరాలు పైబడిన వారికి బీపీ, షుగర్, క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తారని వివరించారు. వ్యాధి ఉన్న వారిని దగ్గరలోని పీహెచ్‌సీలు/ఆయుష్మాన్ సెంటర్లు/అర్బన్ హెల్త్ సెంటర్లలో వైద్యం అందించనున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 43,002 మంది మధుమేహంతో; 85,382 మంది రక్తపోటుతో బాధపడుతున్నారని వెల్లడించారు. చాపకింద నీరులా వ్యాపిస్తున్న ఈ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

రేపు 'ఉమ్మడి' రెజ్లింగ్ పోటీలు

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 19: ఈ నెల 21న కొత్తగూడెం త్రీ ఇంక్లైన్‌లోగల తెలంగాణ క్రీడా మైదానంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల స్థాయి రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించనున్నట్లు ప్రధాన కార్యదర్శి కాశీహుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ 10, 12, 14, 17, 19 బాలబాలికలకు అన్ని బరువు కేటగిరీ విభాగాల్లో పోటీలు ఉంటాయని వివరించారు. వయస్సు ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డులతో ఉదయం 8.00 గంటలకు గ్రౌండ్‌లో రిపోర్ట్ చేయాలని పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన రెజ్లింగ్ క్రీడాకారులను సన్మానించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 8309529743 నంబర్‌లో సంప్రదించవచ్చని సూచించారు.

యువకుడి ఆత్మహత్య

జూలూరుపాడు, ఫిబ్రవరి 19: యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఏఎస్సై కోటేశ్వరరావు తెలిపిన వివరాలు.. మండలంలోని జడలచింత గ్రామస్తుడు దుబ్బ అరవింద్ కుమార్(20) కొంత కాలంగా ముభావంగా ఉంటున్నాడు. చచ్చిపోతానని తల్లిదండ్రులతో చెబుతున్నాడు. అతడికి తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు ధైర్యం చెబుతూనే ఉన్నారు. ఈ నెల 18వ తేదీ మధ్యాహ్నం సమయంలో ఇంట్లోనే అతడు పురుగుల మందు తాగి, అపస్మారక స్థితిలో పడిపోయాడు. కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారు. అతడు బుధవారం మృతిచెందాడు. అతడి తండ్రి నారాయణ ఫిర్యాదుతో కేసు నమోదైంది.

హమాలీలకు రూ.6 వేలు ఇవ్వాలి

ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 19: హమాలీలకు నెలకు రూ.6 వేలు పెన్షన్ ఇవ్వాలని టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్‌షావలి అన్నారు. బుధవారం ఖమ్మం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 21న జరుగనున్న హమాలీ కార్మికుల నాలుగో రాష్ట్ర మహాసభకు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు.

గురుకుల భవనాలను నిర్మించండి

ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 19: ప్రభుత్వం నూతనంగా నిర్మిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురకుల భవనాలను రోంపేడు ప్రాంతంలో నిర్మించాలని మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ అజ్మీర భావ్‌సింగ్‌నాయక్ అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని సమర్పించారు. బీఆర్ఎస్ నాయకులు మునిగంటి శివ, చాంద్‌పాష, బానోత్ బిచ్చా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి

బూర్గంపహాడ్, ఫిబ్రవరి 19: మండలంలోని సారపాక గాంధీనగర్ సేవాలాల్ కమిటీ ఆధ్వర్యంలో సేవాలాల్ మహరాజ్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి కంది మహేష్ సేవాలాల్ మహరాజ్‌కు పూజలు నిర్వహించారు. అనంతరం బోగ్ బండారో నిర్వహించారు.

రైతులకు అవగాహన

టేకులపల్లి, ఫిబ్రవరి 19: ఉత్పత్తి నిర్వహణ దినోత్సం సందర్భంగా రైతులకు పురుగు మందుల పిచికారీపై ఇనిస్టైడ్స్ ఇండియ లిమిటెడ్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ మిరియాల నరేష్ అవగాహన కల్పించారు. బుధవారం మండలంలోని కోయగూడెంలో కంపెనీ ప్రతినిధులు పురుగు మందులు పిచికారీ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. మిరియాల నరేష్, ఎల్.ఉపేందర్, కె రాజేష్, ఎం.సురేష్ రైతులు పాల్గొన్నారు.

పూరిల్లు దగ్ధం.. రూ.5 లక్షల ఆస్తినష్టం

దుమ్ముగూడెం, ఫిబ్రవరి 19: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమైన ఘటన మండలంలోని పెద్ద ఆర్లగూడెంలో బుధవారం చోటు చేసుకుంది. ఆర్ఐ నర్సింహారావు తెలిపిన వివరాలు.. ఆర్లగూడెంలోని పాయం ముత్యాలక్కకు చెందిన పూరిల్లు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా దగ్ధమైంది. ఈ ఘటనలో రూ.2 లక్షల నగదు, ఇంట్లో సామగ్రి పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. ఆర్ఐ నర్సింహారావు పంచనామా నిర్వహించి సుమారు రూ.5 లక్షల ఆస్తినష్టం జరిగినట్లు నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలిపారు.

భద్రాద్రిలో చైన్ స్నాచింగ్ కలకలం

భద్రాచలం, ఫిబ్రవరి 19: భద్రాచలం పట్టణంలో దొంగలు రోజురోజుకు రెచ్చిపోతున్నారు. పట్టపగలే చైన్‌స్నాచింగ్‌కు పాల్పడుతున్నారు. పట్టణంలో ఇందిరామార్కెట్ ప్రాంతంలో కిరాణా దుకాణంలో బుధవారం ఉదయం 6 గంటల సమయంలో వాటర్ బాటిల్ కొనుగోలు చేసేందుకు ఇద్దరు వ్యక్తులు వచ్చారు. బాటిల్‌ను వారికి ఇస్తున్న క్రమంలో ఒక్కసారిగా షాపులోని దొంతు సుశీల మెడలో ఉన్న రెండు బంగారు గొలుసులను లాక్కొని అక్కడి నుంచి ఉడాయించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఆంగ్లంపై పట్టు సాధించాలి

ప్రశంసాపత్రం అందిస్తున్న ప్రిన్సిపాల్

పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 19: మాతృభాష తర్వాత ఆంగ్ల భాషపై విద్యార్థులు పట్టు సాధించాలని లక్ష్మిదేవిపల్లి(ఎస్) ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ కోరారు. ఈ కళాశాల బీకాం తృతీయ సంవత్సరం విద్యార్థిని భట్టు సురేఖ.. ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 'ఇంపార్టెన్స్ ఆఫ్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ అండ్ కమ్యూనికేషన్ స్కిల్స్ ఫర్